రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం : పి.వి. సాయిబాబా

గానం :

# 46. హృదయం సుధా కలశం

ప॥ హృదయం సుధా కలశం

అధరం అమృత చషకం

సఖీ! నీవే ప్రణయ కావ్యం ॥హృదయం॥

చ॥1 శరద్వేళలో శశిబింబముతో - సాటియైన నీ వదనం

కర్పూరాక్షర పరిమళాలతో - కవి నిర్మించిన సదనం ॥హృదయం॥

చ॥2 చిత్ర శిల్ప సంగీత నాట్యముల - వెల్లి విరియు నీ హాసం

నీలి నీలి కెరటాల నింగిలో - తారల మోహన రాసం ॥హృదయం॥

చ॥3 సత్యాహింసలు శాంతి సుఖాలు - జీవన సౌధ మణి స్తంభాలు

పరవశించి నే గాంతును నిరతం - అన్నిట నీ ప్రతి బింబాలు ॥హృదయం॥